Downloaded From :http://cbseportal.com/

# TELUGU (CODE:107)
## Class – XII (2020-21)
## Model Paper – 1

**Time: 3Hrs** **Total: 80 Marks**

## Part – A (40 Marks)

**1.** క్రింది గద్యాంశమును చదివి ఇద్దైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానమును గుర్తించుము. **5x1=5**

ఎ. కృష్ణా పత్రిక ద్వారా జాతీయోద్యమంలో తెలుగువారి భాగస్వామ్యాన్ని భాగధేయాన్ని నిరూపించారు ముట్నూరి కృష్ణారావు గారు. సాంస్కృతిక, కళా, సాహిత్య రంగాలలో రామానంద చటర్జీ నిర్వహించిన 'మోడ్రన్ రివ్యూ' పత్రికతో పోల్చ తగినది కృష్ణా పత్రిక. నాలుగు దశాబ్దాల పాటు ఒక సార్వత్రిక విశ్వవిద్యాలయం గా, ఒక మహా జాతీయ సంస్థగా తెలుగు వాళ్ళను విద్యావంతులను చేసిన కీర్తి ముట్నూరి వారిది. వీరు 1879లో మచిలీపట్టణం లో జన్మించారు. నోబుల్ కళాశాలలో రఘుపతి వెంకటరత్నం నాయుడు శిష్యునిగా కృష్ణారావులో తాత్విక చింతన, జాతీయ దృష్టి, సాహిత్య సౌరభం త్రివేణి సంగమంగా అల్లుకు పోయాయి. మద్రాసులో విద్యార్థిగా ఉండగా బిపిన్ చంద్రపాల్ పత్రిక 'న్యూ ఇండియా' ను చదివి ప్రభావితులైన ముట్నూరి కృష్ణా పత్రిక నిర్వహించడానికి కావలసిన శక్తియుక్తుల్ని సంపాదించారు. 1892 లో కొందరు యువకులు బందరులో సమావేశమై తమ జాతీయ భావాల వ్యాప్తికై' సంఘ సంస్కరణకు 'కృష్ణా జిల్లా సంఘం' స్థాపించారు. దానికి అనుబంధంగా కృష్ణా పత్రిక ప్రారంభించబడింది. దేశభక్త కొండా వెంకటప్పయ్య, శ్రీదాసు నారాయణ రావు మొదట్లో సంయుక్త సంపాదకులుగా ఉండేవారు. ముట్నూరి వారు పత్రికలో సహా సంపాదకులుగా పనిచేశారు. 1907 నుంచి సంపాదక బాధ్యతలే కాకుండా కృష్ణా పత్రిక యజమాని అయ్యాడు. ఇక అప్పటి నుంచి ప్రారంభమైంది శర పరంపరగా వెలువడే కృష్ణా పత్రిక సంపాదక వ్యాసావళి. అదొక రచన కాదు. మహోద్యమం. స్వాతంత్ర్య సంగ్రామం. నిర్విరామ కర్మయోగం. ఏ వారానికి ఆ వారం కృష్ణా పత్రిక కోసం ఆంధ్రులు ఎదురు చూసేవారు. పత్రిక రాగానే పల్లెటూరిలో రచ్చబండ మీద కూర్చొని ఒకరు చదువుతుంటే మిగిలిన వారు చుట్టూ నిలబడి విని గంభీర హృదయాలతో దేశభక్తి సౌరభాన్ని నింపుకొని వెళ్ళిపోయారు.

i. 'మోడ్రన్ రివ్యూ పత్రిక' తో పోల్చదగిన పత్రిక.

అ) ఆంధ్ర పత్రిక ఆ) కృష్ణా పత్రిక ఇ) తెలుగు పత్రిక ఈ) గోదావరి పత్రిక

ii. మచిలీపట్నం నోబుల్ కళాశాలలో ఎవరి శిష్యునిగా ముట్నూరి కృష్ణారావు గారు ఉన్నారు?

అ) కందుకూరి వీరేశలింగం, ఆ) టంగుటూరి ప్రకాశం పంతులు ఇ) రఘుపతి వెంకటరత్నం నాయుడు,

ఈ) కొండా వెంకటప్పయ్య

iii. 1892 లో జాతీయ భావాలను వ్యాప్తి కోసం కొందరు యువకులు బందరులో సమావేశమై దేనిని స్థాపించారు?

అ) గుంటూరు జిల్లా సంఘం ఆ) కృష్ణా జిల్లా సంఘం ఇ) గోదావరి జిల్లా సంఘం ఈ) కృష్ణా పత్రిక

iv. కృష్ణా పత్రిక కు సంయుక్త సంపాదకులుగా ఎవరు ఉండేవారు?

అ) దేశభక్త కొండా వెంకటప్పయ్య, శ్రీ దాసు నారాయణ రావు ఆ) కొండా వెంకటప్పయ్య, ముట్నూరి కృష్ణారావు

ఇ) శ్రీ దాసు నారాయణ రావు ,ముట్నూరి కృష్ణారావు ఈ) ముట్నూరి కృష్ణారావు ,రఘుపతి వెంకటరత్నం నాయుడు

v. ఏ వారానికి ఆ వారం కృష్ణా పత్రిక కోసం ఎదురు చూసిన వారు ఎవరు?

అ) తమిళులు ఆ) కన్నడిగులు ఇ) ఆంధ్రులు ఈ) ఒడిస్సీలు

బి. భారతీయ భాషా కుటుంబాలు లోనే కాక, ప్రపంచ భాషా కుటుంబాల్లో అతి పెద్ద భాషా కుటుంబం ద్రావిడ భాషా కుటుంబం. ఈ ద్రావిడ భాష కుటుంబం ముఖ్యంగా దక్షిణ భారతదేశం అంతటా వ్యాపించి ఉంది. దాదాపు నాలుగు వేల సంవత్సరాల ప్రాచీన సుదీర్ఘ చరిత్ర ఉంది .ఇరవై మూడు భాషలతో ఇంచుమించు ఇరవై నాలుగు కోట్ల జనాభా విలసిల్లుతుంది. ద్రావిడ భాషా కుటుంబంలో తెలుగు భాష చాలా విశిష్టమైంది. భారతదేశంలో మాట్లాడే వివిధ ద్రావిడ, ద్రావిడే తర కుటుంబ భాషల్లోతెలుగు భాష ప్రముఖ స్థానం

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

ఆక్రమించింది .తెలుగు భాష గొప్పతనాన్ని గూర్చి పేనోళ్ళ పొగిడారు మరుగున పడిన అనేక తెలుగు కావ్యాలను, పద్యాలను, రచనలను వెలుగులోకి తెచ్చారు. నిఘంటువులను, వ్యాకరణ గ్రంథాలు స్వయం గా రాసాడు. పరిష్కృత ప్రతులు తయారుచేసి ముద్రించారు. తెలుగు భాషకు చేసిన సేవ అనన్య సామాన్యం .తెలుగు భాషకు అంతర్జాతీయంగా కీర్తి ప్రతిష్టలు తెచ్చింది అన్న విషయం మనం మరచిపోకూడదు. తెలుగు భాషకు ఉన్న విశిష్టతను బట్టి, శృతి మాధుర్యాన్ని బట్టి పాశ్చాత్యులు ఈ భాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ ' అని ప్రస్తుతించారు .భారతీయ భాషల్ని విపులీకరిస్తూ' జె టి ఎస్ హాల్డేన్ ' తెలుగు భాషకు ,అత్యంత సమన్వయ శక్తి ఉన్నదని, దీనికి విభిన్న స్రవంతుల్ని తనలో లీనంచేసుకొనే.సమర్ధత వున్నదని కొనియాడారు. 'సాహితీ సమరాంగణ సార్వభౌముడు' శ్రీ కృష్ణ దేవరాయలు 'దేశభాషలందు తెలుగు లెస్స' అని కొనియాడారు. యొవత్భారతదేశంలో సంగీతానికి అనువైన చక్కని అజంత భాష తెలుగు. క్రీస్తు పూర్వం హాలుని 'గాథాసప్తశతి' రచనా కాలానికే తెలుగు భాష వాడుకలో ఉన్నట్లు చారిత్రక, సాహిత్య పరిశోధనల ద్వారా తేటతెల్లం అవుతున్నది.

i.భారతీయ భాషలను విపులీకరిస్తూ తెలుగు భాషకు అత్యంత సమన్వయ శక్తి కలదని ఎవరు కొనియాడారు?

అ) సి.పి.బ్రౌన్ ఆ) శ్రీ కృష్ణ దేవరాయలు ఇ) జె .టి .ఎస్ హాల్డేన్ ఈ) జార్జి క్లియర్ సన్

ii. ప్రపంచ భాషా కుటుంబాల్లో అతి పెద్ద భాషా కుటుంబం ఏది?

అ) యూరోపియన్ భాష ఆ) ద్రావిడ భాష ఇ) సంస్కృత భాష ఈ) పాళీ భాష భాష

iii. హాలుడు రాసిన గ్రంథం ఏది ?

అ) పూర్వగాథాలహరి ఆ) గాధాసప్తశతి ఇ) శబ్దరత్నాకరం ఈ) సౌందర్య లహరి

iv. మరుగున పడిన అనేక తెలుగు కావ్యాల్ని పద్యాల్ని వెలుగులోకి తీసుకువచ్చింది ఎవరు?

అ) ప్రాచీనులు ఆ) పాశ్చాత్యులు ఇ) చోళులు ఈ) కాకతీయులు

v. వివిధ ద్రావిడ ద్రావిడ ఇతర కుటుంబ భాషల్లో ప్రముఖ స్థానం ఆక్రమించిన భాష ఏది?

అ) కన్నడం ఆ) తుళు ఇ) తమిళం ఈ) తెలుగు

**2.** **క్రింది గద్యాంశమును చదివి ఇధైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానమును గుర్తించుము. 5x1=5**

ఎ. 19వ శతాబ్దంలో భారతదేశంలో సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమం ప్రారంభమైంది .కొత్త భావనలు ,ఆలోచనలు మేధావులను ,సంస్కర్తలను, కళాకారులను ఉత్తేజ పరిచాయి .ఆంధ్రప్రదేశ్ లోకూడా రఘుపతి వెంకటరత్నం నాయుడు, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి మొదలైన మహనీయుల కృషితో ఆధునిక రచనలు వ్యాప్తిలోకి వచ్చాయి. తెలుగు సాహిత్యంలో ఆధునిక సాహిత్య ప్రక్రియలకు ప్రారంభకులు వీరే. తెలుగులో వచన సాహిత్యం,వ్యాసం, కథానిక, నవల , నాటిక ,నాటకం, జీవిత చరిత్ర మొదలైన ప్రక్రియలు విస్తృతంగా వ్యాప్తిలోకి వచ్చాయి. కథానిక ప్రక్రియలో ప్రామాణికమైన రచనలు చేసి ముందుచూపుతో తరువాతి తరాలకు ఆదర్శప్రాయమైన వారు గురజాడ .వీరి 'దిద్దుబాటు' కథానిక తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి కథానికగా పేరొందింది. మీ పేరేమిటి ,మెటిల్డా ,పెద్ద మసీదు ,సంస్కర్త హృదయం ,అనే రచనలు కూడా గురజాడ వారి పాండిత్య ప్రతిభకు నిదర్శనాలు .ఆధునిక వచన సాహిత్యం లో బహు జనాదరణ అందుకున్న ప్రక్రియ కథానిక. సంక్షిప్తం , ఏకాంశ వ్యగ్రత , స్వయం సంపూర్ణత దీని ప్రత్యేక లక్షణాలు . సంక్షిప్తత అనగా సం గ్రహిత కలిగినది అని అర్థం . అనగా సంఘటనలు, పాత్రలు ,సంవాదములు మొదలైన వానిలో సంక్షిప్తత కనిపించాలి. అనావశ్యకమైన విస్తృతికి పోకుండా చెప్పవలసిన దాన్ని వీలైనంత తక్కువ లో చెప్పే నేర్పు రచయిత లో ఉండాలి .అలాగని కథనంలో ఏ ఒక్క అంశమును వదిలి వేయరాదు .కథా సంవిధానంలో మొదటి నుండి చివరి వరకు ఒకే ఒక ప్రధానాంశం ఆశ్రయించుకుని రచన సాగవలెను ఇదియే ఏకాంశ వ్యగ్రత . రచయిత లక్ష్యము నెరవేరునట్లు కథానిక సంపూర్ణ మై ఉండాలి. రచనలు చదువరి నిమగ్నుడు అయ్యేటట్లు చేయగలిగి ఉండాలి . నిర్భరత, కథనం ,వర్ణనము, వాతావరణం ,శైలి, పాత్రలు సంవాదము ఈ లక్షణములను పోషించును. ఆఖ్యాయిక, కథ , ఖండ కథ, సరి కథ ,కథానిక అని గద్య కావ్యములు అయిదు విధములు అని అగ్ని పురాణము లోను, ధ్వన్యాలోకం లోనూ చెప్పబడినది.దీనిలో

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

కథా విస్తృతిని బట్టి ఆఖ్యాయిక అన్నింటిలో పెద్ద దనియు, కథానిక అన్నింటిలో చిన్నదనియు చెప్పవచ్చు. కథానికకే చిన్న కథ అని నామాంతరము. కానీ సాధారణంగా కథ, కథానిక ,చిన్న కథ అను మూడింటిని సమానార్ధకంగా వాడుట పరిపాటి .కానీ కథ అను పదమునకు ప్రయోగ విస్తృతి ఎక్కువ. కథను ఎందుకోసం రాస్తున్నామో అనే దృష్టితో చూసినపుడు రెండు అంశాలు కనిపిస్తాయి. ఒక నిర్దిష్ట సామాజిక ప్రయోజనం కోసమే రా కోసం రాసే కథలు వీనిని ప్రయోజనాత్మక కథలు అంటారు, కేవలం ఆనందం కోసం, కాలక్షేపం కోసం రాసే కథలు కాలక్షేప కథలుగా చెప్పవచ్చు కథను మనస్సుకు హత్తుకునేలా చెప్పే పద్ధతి ని శిల్పం అంటారు .సాధారణమైన మాటల్లో చెప్పుకోవాలంటే, ఏం చెప్పామో దాన్ని కథా వస్తువు అని, ఎలా చెప్పాము దాన్ని శిల్పం అని చెప్పవచ్చు. కథకు ముడిసరుకు జీవితం. ఈ ముడి సరుకును కళగా మార్చి పాఠకుని అనుభవంలోనికి తీసుకురావటానికి రచయిత చేసే ప్రయత్నమే ఈ శిల్పం.

i. కథకు ముడిసరుకు.

అ) జీవితం ఆ) భావం ఇ)వాస్తవం ఈ) సంఘటన

ii.సామాజిక ప్రయోజనం కలిగిన కథలు

అ) కాలక్షేప కథలు ఆ) ఉత్తుత్తి కథలు ఇ) ఆనంద కథలు ఈ) ప్రయోజనాత్మక కథలు

iii. తెలుగు సాహిత్యం లో మొదటి కథానిక రాసింది.

అ) కందుకూరి ఆ) గిడుగు ఇ) శ్రీ శ్రీ ఈ) గురజాడ

iv. భారతదేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం ఎప్పుడు మొదలైంది .

అ) 17వ శతాబ్ది ఆ) 18వ శతాబ్ది ఇ) 19వ శతాబ్ది ఈ) 20వ శతాబ్దం

v. కథా విస్తృతిని బట్టి అన్నింటిలో పెద్దది.

అ) ఆఖ్యాయిక ఆ) కథ ఇ) కథానిక ఈ) చిన్న కథ.

**బి.** వ్యాసం అనే మాట ఇంగ్లీషు భాషలోని ఎస్సే కు పర్యాయ పదంగా వాడుతున్నాం . వ్యాసం అంటే ఒక విషయాన్ని విపులీకరించి భావాలను వివరించి చెప్పటం అని అర్థం. వివిధ సామాజిక రంగాలకు సంబంధించిన భావాలను చక్కగా వ్యక్తపరచు సాధనమే వ్యాసం. వ్యాస రచయిత తాను చెప్పదలుచుకున్న విషయాన్ని క్రమపద్ధతిలో కార్యకారణ సంబంధం ఉండేటట్లు చెబుతాడు. అనగా ఏ పనికైనా ఒక హేతువు ను వివరిస్తూ వివరించటం అన్న మాట. ఆ విధంగా చెప్పటం వల్లనే రచయిత వ్యాసం ద్వారా ఏం చెప్పదలచుకున్నాడో, అది పాఠకునికి సరైన రీతిలో అర్థం అవుతుంది. వ్యాస రచనలో పేరాలు అతి ముఖ్యమైనవి. వీటిలో సంపూర్ణ భావాన్ని ప్రతిపాదించే వాక్యాలు ఉంటాయి. అలాంటి వాక్య సముదాయాలను కలిసి ఒక వ్యాసం రూపొందుతుంది వ్యాసం ఒక క్రమపద్ధతిలో పేరాకు పేరాకు మధ్యతర్క బద్ధతతో ఉన్నప్పుడే సమగ్రత ఏర్పడుతుంది. వీటి సముదాయమే వ్యాసం. వ్యాసంలో విషయ ప్రస్తావన, విషయ వివరణ , ముగింపు ఘట్టాలు ఉంటాయి. సాహిత్యంలో వ్యాస ప్రక్రియ అతి ప్రధానమైనదిగా భావింప బడుచున్నది. సాహిత్య వికాసం పొందినట్లే, వ్యాసం కూడా సమాజ అవసరాలకు అనుగుణంగా వికాసం పొందింది . అనేక విధాలుగా మార్పులు చెందుతూ వస్తున్న ది. వ్యాసాలను స్థూలంగా ఐదు రకాలుగా విభజించవచ్చు. వైజ్ఞానిక వ్యాసాలు, తాత్విక వ్యాసాలు , సమీక్ష వ్యాసాలు , పత్రికా వ్యాసాలు , చారిత్రక వ్యాసాలు గా విభజించ వచ్చు. నరసింహ నాయుడు, పరవస్తు వేంకట రంగాచార్యులు , కందుకూరి మొదలైన వాళ్ళు ప్రమేయాలు , సంగ్రహాలు, వచన కావ్యాలు , ఉపన్యాసాలు మొదలైన పేర్లతో వ్యాసానికి సమానమైన రచనలు చేశారు. కాని ఈ వ్యాసం అనే మాటను మొట్టమొదటి ఉపయోగించిన వారు గురజాడ అప్పారావు. తన రచనలు వ్యాసాలు అనటంతో అప్పటి నుంచి తెలుగులో వ్యాసం రచనా ప్రక్రియ గా స్థిరపడింది. కొడవటిగంటి కుటుంబరావు గారిని శాస్త్రవిజ్ఞాన వ్యాసకర్తగా గుర్తించారు. పానుగంటి లక్ష్మీ నరసింహారావు గారి వ్యాసాలు కూడా తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి. వారి వ్యాసాలు హాస్య అధిక్షేపం తో కూడి ఉంటాయి.

i. పానుగంటి వారి వ్యాసాలు ఈ విధంగా ఉంటాయి.

అ) ఆధునికతతో ఆ) హాస్య అధిక్షేపం తో ఇ) సాహిత్యపరంగా ఈ) సామాజికతతో

ii. వ్యాసం అనే పదాన్ని మొదట ప్రయోగించింది.

అ) కందుకూరి వీరేశలింగం ఆ) గిడుగు రామమూర్తి ఇ) గురజాడ ఈ) దాశరధి

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

iii. వ్యాసం అనే పదాన్ని ఏ పదానికి పర్యాయ పదంగా వాడుతున్నాం

అ) Story ఆ) Novel ఇ) Essay ఈ) Drama

iv. విజ్ఞాన శాస్త్ర వ్యాసకర్త

అ) పానుగంటి ఆ) కుటుంబరావు ఇ) రాళ్ళపల్లి ఈ) కందుకూరి

v. ఈ పేరా చదివిన తరువాత వ్యాసాలు ఎన్ని రకాలుగా విభజించవచ్చు.

అ) 2 ఆ) 5 ఇ) 4 ఈ) 3

**3. క్రిందిప్రశ్నలలో నాలుగింటికి సమాధానాలు రాయము. ప్రతి ప్రశ్నకి నాలుగేసి సమాధానాలు ఉన్నాయి. వాటిలో సరైనసమాధానమును ఎన్నుకొని రాయండి.** **4x1=4**

i.మత్తేభ వృత్తానికి ఎన్ని అక్షరాలు ఉంటాయి.

అ) 20 ఆ) 19 ఇ)21 ఈ) 18

ii. పదవ అక్షరము యతి స్థానము కాగల వృత్త పద్యం ఏది ?

అ) మత్తేభం. ఆ) ఆటవెలది. ఇ) ఉత్పలమాల ఈ) చంపకమాల

iii. చంపకమాల పద్యములో మూడక్షరాల గణాలు ఎన్ని ఉంటాయి ?

అ) 5 ఆ) 6 ఇ) 7 ఈ) 4

iv. 'భ, ర, న, భ, భ, ర, వ ' గణాలు కల వృత్త పద్యం .

అ) చంపకమాల ఆ) ఉత్పలమాల ఇ) ఆటవెలది. ఈ) శార్దూలం

v. " సురుచిర తారకా కుసుమ శోభినభోంగణ భూమి గాలమన్ " పై పద్యపాదంలో యతి మైత్రి గల అక్షరాలు.

అ) సు - శో , ఆ) సు – భి , ఇ) సు – మ , ఈ) సు – సు

**4. క్రింది ప్రశ్నలలో ఏవైనానాలుగింటికి సమాధానం రాయండి. వానిదిగువ ఇచ్చిన సమాధానాలలో సరి అయినదాన్ని ఎన్నుకొని రాయండి.** **4x1=4**

i. "తాటియంత విల్లు ధరించి ఉన్నావు" ఇందరి అలంకారము ను గుర్తించండి .

అ) ఉపమాలంకారం ఆ) అతిశయోక్తి ఇ) శబ్దాలంకారం. ఈ) పైవేవీ కావు.

ii. ఈ క్రింది వానిలోఉపమాలంకారానికి ఉదాహరణ.

అ) ఆమె ముఖము చంద్రబింబము వలె ప్రకాశించుచున్నది. ఆ) మూషిక కచ్ఛపము లు బిల, జలము లలో దూరినవి.

ఇ) పార్లమెంట్ భవనములు ఆకాశము నంటుచున్నవి. ఈ) ముఖచంద్రుడు ప్రకాశించుచున్నాడు.

iii. సామాన్య మును విశేషము చేతను, విశేషమును సామాన్యము చేతను సమర్థించిన యెడల.

అ) అర్థాంతరన్యాస. ఆ) ఉపమ. ఇ) రూపక ఈ) అతిశయోక్తి

iv. వర్ణ్యము అనగా నేమి?

అ) ఉపమానం. ఆ) సమాన ధర్మం ఇ) ఉపమా వాచకం. ఈ) ఉపమేయం

v. ఉపమాలంకారము లో ఎన్ని వస్తువులు ఉండును

అ) 4 ఆ) 3 ఇ) 5 ఈ) 6

**5. కింది వానిలో ఏవైనా నాలుగింటికి సమాధానమురాయండి. దిగువ ఇచ్చిన సమాధానంములలో తగిన దానిని ఎన్నుకొని రాయండి.** **4x1=4**

i. ఉభయ పదార్థ ప్రాధాన్యము కలది

అ) ద్వంద్వ సమాసం. ఆ) ద్విగు సమాసం. ఇ) బహువ్రీహి సమాసం. ఈ) రూపక సమాసం

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

ii. ‘ విద్యా ధనము' ఇది ఏ సమాసం .

అ) ద్విగు సమాసం ఆ) రూపక సమాసం ఇ) ద్వంద్వ సమాసం. ఈ) పైవేవీ కావు.

iii. క్రింది వానిలో ద్విగు సమాస లక్షణం.

అ) ఉభయ పదార్థ ప్రాధాన్యము కలిగినది ఆ) పూర్వ పదార్థ ప్రాధాన్యం కలిగినది.

ఇ) పూర్వ పదము సంఖ్యా వాచకం కలిగినది ఈ) ఉత్తర పదార్థ ప్రాధాన్యం

iv. ‘ ముక్కంటి ' ఈ పదం ఏ సమాసం.

అ) ద్విగు సమాసం. ఆ) బహువ్రీహి సమాసం. ఇ) ద్వంద్వ సమాసం. ఈ) పైవేవీ కాదు

**6. కింది వానిలో ఏవైనా నాలుగింటికి సమాధానమురాయండి. దిగువ ఇచ్చిన సమాధానంములలో తగిన దానిని ఎన్నుకొని రాయండి.** **4x1=4**

i. జలధరము

అ) మేఘము , మొయిలు ఆ) మేఘము, ఆకాశం. ఇ) మన్ను , మిన్ను. ఈ) పైవేవీ కావు

ii. సంగ్రామము

అ) యుద్ధం , రణం. ఆ) రణం, వనం ఇ) యుద్ధం , సిద్ధం ఈ) పైవన్నీ

iii. పత్ని .

అ) భార్య , ఇల్లాల. ఆ) ఇల్లాలు , వియ్యపురాలు ఇ) స్త్రీ. , శ్రీ ఈ) పైవన్నీ

iv. పుండరీకం.

అ) పులి , వ్యాఘ్రము. ఆ) పులి, పిల్లి ఇ) వ్యాఘ్రం , జంబుకం. ఈ) ఇవేవీ కాదు

v. నేల.

అ) ధరణీ పుడమి. ఆ) పుడమి, నింగి. ఇ) నింగి , నేల. ఈ) పైవన్నీ

**7. క్రింది వచన గేయాన్ని చదివి 4 ప్రశ్నలకు సరైన సమాధానాన్ని ఎన్నుకొని రాయండి.** **4x1=4**

మింటి నుండి మెడలు వంచి చూసి
తమ అందం చినుకుల కుప్పలుగా పోసి
అంతులేని ఆకాశమంత ఆనందంతో
మెలికలు తిరుగుతూ మిలమిల మెరుస్తాయి మేఘాలు.

పక్షాలు పోయిన పాదాలు వచ్చి
పర్వతాలు పోరాడుతున్నట్లు
పరుగెత్తే రెండంతస్తుల బస్సుల ని చూసి
గిరిశిఖర భ్రాంతితో క్రిందికి దిగి వచ్చిన మేఘాలు

పైకి తిరిగి వెళ్లడానికి బద్ధకం వేసి కాబోలు
బహుకాల నగర దర్శనం భాగ్య ప్రాప్తిచే కాబోలు
ఆ రాత్రికి సినిమా చూసి ఉదయమే వెళ్ళొచ్చని కాబోలు
గిరిశిఖర భ్రాంతితో క్రిందికి దిగి వచ్చిన మేఘాలు
అక్క డే నిలబడి పోతాయి హర్షం వర్షం గా కురిపిస్తూ

నడి బజారులో పడిపోయి న మూర్ఛ వాడు
బిందెలతో దాహం త్రాగినట్లు

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

పగుళ్ళు వారి నోరు తెరుచుకుని కూర్చున్న భూదేవికి
పల్లెల్లో పది దుక్కుల యినా లెక్క ఉండదు
పల్లెసీమలో వానల మేనాల మీద
దీనినుండి సస్య సమృద్ధి దించే వర్ష కాంత
అవసరం లేనప్పుడు అడిగితే అప్పులు సులువుగా లభించినట్లు
అక్కరలేని నగరంలో కూడా పుష్కలంగా కురుస్తుంది

విసుక్కునే నగర ప్రజల వీపులు చిల్లులు పొడిచే
జల్లులతో వెక్కిరిస్తుంది సగం వచ్చి సగం రాక
స్వాగతం చెప్పని పట్న వాసాల సాగిన ఉదయపు జల్లు
రాత్రి వచ్చిన చుట్టంలా తిష్ట వేస్తుంది తిరిగ్గా

నగరంలో కురిసే వాన కు తెలుసు
గొడుగు, జీతపు రూ కల్లో మిగిల్చి
కొన గలగటం వట్టి మాటని
గోనె సంచీ కప్పుకోవడం నాగరికుల కు మోటని

తడిసిమోటనిడై వణుకుతూ వచ్చి
వంటింట్లో కుంపటి ముందు కూర్చొని
మర్నాడు మంచం ఎక్కితే
తను చేసిన ఘనకార్యం కనులారా చూసుకుంటున్నట్లు
కిటికీ లోంచి తొంగి చూస్తుంది చిటపట చిలిపి జల్లులతో

నగరంలో కురిసే వాన కు తెలుసు
ఆఫీసులు సరిగ్గా సాయంత్రం
ఐదు గంటలకు వదులుతారని

నగరంలో కురిసే వాన కు తెలుసు
పలకా పుస్తకాలు నెత్తిన పెట్టుకుని
పరిగెత్తే బలి పిల్లవాడు
కాలుజారి బురదలో పడినా, కారు చక్రాలు మురికి చిమ్మినా,
వాళ్ళమ్మ వాడినే అరుస్తుందని
తల్లీ కొడుకుల చర్చ తనమీదికి మొగ్గ కుండా
తీరా ఆ సమయానికి తెలీనట్లు వెలిసిపోతుంది.

i.పూర్వం పర్వతాలకు ఏమి ఉండేవని కవి అన్నాడు .

అ) రెక్కలు. ఆ) చేతులు. ఇ) కాళ్లు ఈ) పైవన్నీ

ii. నగరంలో కురిసే వానకు ఆఫీసులు ఎన్నింటికి వదులుతానని తెలుసు అని కవి అన్నాడు.

అ) ఉదయం 10 గంటలకు ఆ) సాయంత్రం నాలుగు గంటలకు. ఇ) సాయంత్రం ఐదు గంటలకు. ఈ) రాత్రిపూట

iii.ఈ వచన గేయం రచయిత ఎవరు.

అ) కుందుర్తి ఆంజనేయులు ఆ) కొడవటిగంటి కుటుంబరావు. ఇ) కొండా వెంకటప్పయ్య ఈ)కుందుర్తి సుబ్బారావు

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

iv. బడి వదిలే సమయంలో వర్షం ఏమై పోతుంది

అ) ఏమీ తెలియనట్లు వెలిసి పోతుంది ఆ) బాగా కురుస్తుంది ఇ) కొద్దిగా కురుస్తుంది ఈ) పైవన్నీ

v. ఏది నాగరికుల కు మోటని ఈ పంక్తుల ద్వారా తెలుస్తుంది .

అ) గోనెసంచి కప్పుకోవడం ఆ) దుప్పటి కప్పుకో వడం. ఇ) గొడుగు పట్టుకోవడం. ఈ) పైవేవి కాదు

**8. క్రింది గద్యము చదివిఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానములు ఎన్నుకొని రాయండి. 5x1=5**

చార్లీ చాప్లిన్ బాల్యంలోనే ఉత్తమ నటునిగా పరిగణించబడ్డాడు. ప్రతిభ కంటే పరిస్థితులే అతనిని నటునిగా మార్చాయి .అతని ప్రథమ నటన అనుభవం చాలా యాదృచ్చికంగా జరిగింది. తల్లిదండ్రు లిద్దరూ నాటకాల్లో నటించే వాళ్ళే. కానీ తండ్రి తాగుడుకు అలవాటు పడి నట జీవితం నుంచి నిష్క్రమించాడు. లండన్లో ఆ రాత్రి ఒక నాటకం ఆడుతున్నారు .చాప్లిన్ తల్లి కూడా ఆ నాటకంలో ఒక పాత్ర పోషిస్తుంది .ఆమె గాత్రంలో సహజంగా ఒక లోపం ఉండేది .కాసేపు పాడే సరికి కీచు గొంతు పడేది. ఆ రాత్రి కొంత నాటకం అయిన తర్వాత ఆమె గొంతు పెగల్లేదు. గ్రీన్ రూములో ఉన్న చాప్లిన్ ను ప్రత్యామ్నాయంగా రంగంల్లో దించారు .అప్పటికి చాప్లిన్ ఆరేళ్ళ అర్భకుడు. అయినా నిర్భయంగా రంగ మెక్కి ఒక పాట పాడు. ప్రేక్షకులు ముగ్ధులయ్యారు .అది మొదలు ఆమె ఎప్పుడూ వేషాలు వేయలేదు. అప్పుడప్పుడు నాటకాల్లో పాల్గొనగా వచ్చే కొద్దిపాటి కిరాయి తోనే ,వాళ్ళంతా దినాలు గడపసాగారు. ఆరేళ్ల అర్భకుని పై సంసారాన్ని సాకి సంరక్షించవలసిన గురుతర బాధ్యత పడ్డది . అప్పటినుండి సమాజగత వైరుధ్యాల ప్రభావం అతని జీవితాన్ని శాసించ సాగింది. సంక్షోభించ సాగింది .

కొన్నేళ్లు గడిచేసరికి ఒక నాటక సమాజం లో చేరి యూరప్ లో ప్రదర్శనలు ఇచ్చేందుకు బయలుదేరాడు. చార్లీ చాప్లిన్ అప్పటికి తొమ్మిది ఏళ్ల కుర్రాడు. కేవలం ఉదర పోషణకై తల్లిని ,అన్న ను, మాతృదేశాన్ని విడనాడ వలసిన విషాద పరిస్థితులు! అతని అన్న కూడా ఏదో నౌకలో ఉద్యోగం చూసుకుని ఇల్లు వదిలి పోయాడు .తల్లి ఏకాకిగా లండన్లో నిలిచిపోయింది. దుర్భర జీవన పరిస్థితులు ముగ్గుర్ని నిర్దాక్షణ్యంగా విడదీశాయి. ఆకలి ,దారిద్యం ముగ్గురి జీవితాల్లోని సహజ అనుభూతుల్ని ,అనురాగాన్ని ధ్వంసం చేశాయి.అనుబంధ బాంధవ్యాలు హతం అయిపోయాయి . సర్వ లోపభూయిష్ట మైన సమాజం దీనికంతటికీ ప్రధాన కారణమని చాప్లిన్ కు తెలుసు. అయినా అతను సమాజాన్ని దూషించటం గాని ,నిందించటం గాని చేయడు .జీవితానికీ సమాజానికీ ఉన్న విడదీయరాని బలమైన అంతర్గత సంబంధాన్ని కళాకారుడిగా ఆవిష్కృతం చేయడమే తన కర్తవ్యమని అతడెరుగును.

i. చార్లీ చాప్లిన్ ని ఉత్తమ నటునిగా మార్చినది ప్రతిభ ని, మించి ఇంకొకటి ఏది ?

అ) పరిస్థితులు. ఆ) వయసు ఇ) నటించాలనిఇష్టం. ఈ) పైవన్నీ

ii. చార్లీ చాప్లిన్ యూరప్ లో ప్రదర్శనలు ఇవ్వడానికి బయలుదేరినప్పుడు ఆయన వయస్సు ఎంత.

అ) నాలుగు సంవత్సరాలు ఆ) ఆరు సంవత్సరా లు ఇ) తొమ్మిది సంవత్సరాలు ఈ) 10 సంవత్సరాలు.

iii. చార్లీ చాప్లిన్ తండ్రి తన నటనా జీవితం నుంచి ఎందుకు నిష్క్రమించాడు?

అ) నటన మీద ఇష్టం లేక ఆ) భార్య అంటే ఇష్టం లేక. ఇ) అతి తాగుడుకు అలవాటు పడి ఈ) పైవేవి కాదు.

iv. చార్లీ చాప్లిన్ , తల్లి , అన్న జీవితాల్లోని సహజ అనుభూతుల్ని , అనురాగాన్ని ధ్వంసం చేసినవి .

అ) కష్టం ఇష్టం. ఆ) ఆకలి దారిద్ర్యం. ఇ) ఆకలి నటన మీద ఇష్టం ఈ) పైవేవి కాదు.

v. ' అర్భకుడు' పదానికి అర్థం.

అ) బాలుడు ఆ) బద్ధకస్తుడు ఇ) మంచివాడు ఈ) మతి లేని వాడు

**9. క్రింది గద్యము చదివిఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానములు ఎన్నుకొని రాయండి. 5x1=5**

ముసలాయన వారం రోజుల నుంచి నాకు కనపడటం లేదు . మంచం పట్టాడు అని ఎవరో అనగా విన్నాను . ఆయన కూడా కనపడడు కాబోలు ! ఇది ఇలా ఉండగా ముసలి పశువుల్ని , వారు పనికి ఉపయోగించని పశు వుల్ని కొనడానికి ఊర్లోకి ఎవరో వచ్చారు అని విన్నాను. వారు పశువులను అయినకాడికి కొని, మాంసం కోసం కసాయి కొట్టుకు తోలుతారట. రైతులకు ఈ విషయం తెలిసి ఉంటే తెలియనట్టు నటించి అమ్మివే స్తారట . ఎంత అన్యాయం ! ఆ పరిస్థితి వస్తే నాపీడ ఏదో ఒక విధంగా వదిలించుకోవడానికి నా యజమాని వెనుదియ్య డు అని నా అనుమానం . మా జాతి పట్ల రైతులు యిది వరకు ఇంత నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించేవారు కాదు .అహోరాత్రులు తమ కోసం పని చేసి వృద్ధాప్యంలో అడుగుపెట్టిన మా జాతిని ఎంతో గౌరవంగా చూసేవారు . మా గతం తెలియని పిల్లలు మమ్ము లను ఆటలు పట్టించడానికి ప్రయత్నిస్తే , దాని సంగతి మీకేం తెలుసోయ్ ? దాని రోజుల్లో ...అని మేము చేసిన ఘనకార్యాలన్ని చెప్పి , మమ్ము లను పొగిడి మా పట్ల వారికి సానుభూతి కలిగేటట్లు

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

చేసేవారు . " అది మన ఇంట్లో అడుగు పెట్టిన తర్వాతే మనకు కలిసొచ్చింది అమ్మా ! దానిని ఏమీ అనకండి. అంటే దేవుడు మెచ్చడు " అనేది ఇల్లాలు . ఆ రోజులు గతించిన్నై. ఉపయోగపడిన నాళ్లు ఉపయోగించుకుని , తరువాత కాటికి కాళ్ళు పట్టుకుని యీడ్చేరోజులు ఇవి. కొడుకు కన్న తండ్రిని , తల్లినే ఈ పని చేస్తున్నాడు . ఇక మా దేముంది . నోరులేని జీవాలం. నాకు ఇప్పుడు ఏ కోరిక లేదు .ఒక్కసారి ముసలాయన భుజంమీద తల ఆన్చి కన్నీళ్లు పెట్టుకునే అవకాశం ఉంటే చాలు .ఆయన ఒక్కసారి తన చల్లని వ్రేళ్ళతో నా మెడ నిమిరితే చాలు . ఆయన కంటే ముందు నేను దాటి పోతే చాలు . అదిగో ఆ కాకిని చూశారా ! ఎట్లా కుప్పి గంతులు వేసుకుంటూ వస్తూందో ! నా వెన్ను మీద ఉన్న పుండును తడవ తడవకు వచ్చి పొడుస్తూ ఉంటుంది . దాన్ని నేను ఎట్లా ఆపగలను ? తోక కూడా లేపలేనే ? ఆ పుండు కు ఏదన్నా మందు రాయించక పోతే పోయాడు నా యజమాని .చినిగిన ఏ పాత గోని గుడ్డతో నో కాస్త కప్పించకూడదు . కప్పించడు . ఆగోని గుడ్డని పాడు చేయటం మాత్రం ఎందుకు? అనుకుంటాడు కాబోలు . అదిగో వస్తుంది కాకి .అబ్బా !...

i. " ముసలాయన వారం రోజుల నుంచి నాకు కనపడటం లేదు . మంచం పట్టాడు అని ఎవరో అనగా విన్నాను ." ఈమాటలు ఎవరు అన్నారు.

అ) ముసలి ఎద్దు. ఆ) ముసలి అవ్వ. ఇ) యజమాని భార్య. ఈ) యజమాని తండ్రి

ii. గోనె గుడ్డను తనపై కప్పితే బాగుండునని ఎద్దు ఎందుకు భావించింది.

అ) తన వీపుమీద పుండును కాకి పొడవ కుండా ఉంటుందని . ఆ) దెబ్బ తగలకుండా ఉంటుందని

ఇ) యజమాని కొట్టకుండా ఉండాలని 4) చూసేవాళ్ళకు బాగుండదని.

iii. ఒకప్పుడు వయసుమీరిన పశు జాతిని రైతులు ఎలా చూసేవారు .

అ) ఎంతో గౌరవంగా చూసేవారు ఆ) ఎంతో బాధగా చూసేవారు ఇ) నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించేవారు. ఈ) అసూయగా చూసేవారు

iv. ఎద్దుల సేవ వాటి పూర్వ చరిత్ర తెలియని పిల్లలు ఎద్దులను ఆట పట్టించడానికి ప్రయత్నిస్తే పెద్దవారు ఏం చేసేవారు.

అ) ఎద్దులు చేసిన తప్పులు చెప్పి వారిలో అసహ్యం పెంచేవారు ఆ) పిల్లలని మాట్లాడనిచ్చే వారు కాదు

ఇ) ఎద్దులు చేసిన ఘనకార్యాలు చెప్పి , సానుభూతి కలిగించేవారు. ఈ) పైవేవీ కాదు.

v." అది మన ఇంట్లో అడుగు పెట్టిన తర్వాత , మనకు కలిసి వచ్చిందమ్మా ! " అని ఎవరు అన్నారు

అ) ముసలాయన ఆ) ఆ ఇంటి ఇల్లాలు ఇ) యజమాని ఈ) పిల్లలు

## విభాగం – బి (40 marks)

**10. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమగ్ర జవాబు రాయండి.** **1x4=4**

i. చార్లీ చాప్లిన్ వ్యక్తిత్వాన్ని మీ పాఠ్యభాగం ఆధారంగా వివరించండి .

ii. కవి నవలాకారుడిగా అడవిబాపిరాజు విశిష్టత వివరించండి .

**11. క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్య రాయండి?** **1x3=3**

i. అతని హాస్యం ఒకే సమయంలో నవ్వును కన్నీళ్లను తెప్పించేది .

ii. ఆరోజు ఊరంతటికీ పండుగ దినం .

iii. కుక్క మంచం మీద మునగ తీసుకు కూర్చుని ఉండేవాడు.

**12. క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు వ్రాయండి** **1x6=6**

i. తడవే లోరి పుళిందరాజ! చను మధ్యాహ్నంబు డాయంగన
య్యెడు నీవేళ శివార్చనంబునకు మా కేకాంతమై యుండగా
బడు నీవుం గడు డస్సినాడ వటవీపంక్తి ప్రచారంబులన్
విడు కోపం బిదె శాంతి గైకొనుమ వాగ్వివాదమిం తేటికిన్

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

ii. ఏమిటి కింత వరకు తరలె ళేక్షణ! చెప్పుమటన్న లేచి య
బ్బామిని మేనగల్లు పయి బయ్యదకొంగు దలంగిజాఱ, నె
మ్మో మరవాల్చి యూరుపుల ముంగరముత్యము గంద
నేడిచెన్ గోమాల నూతనస్వరము గ్రోలుచు కోయిల పిల్లయో యానం

**13. క్రింది ప్రశ్నలలో ఒకదానికి ఇరవై వాక్యాలలో సమాధానం రాయండి.** **1x4=4**

i. అర్జునుడు కిరాతుని తో పలికిన పలుకులేవి

ii. నగర జీవితాన్ని గురించి వర్షానికి గల అవగాహన వివరించండి.

**14. క్రింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్య రాయండి?** **1x3=3**

i. రాత్రికి వచ్చిన చుట్టంలా తిష్టవేస్తుంది తీరిగ్గా!

ii. శాంతి పరులకు నేలరా సత్వ హింస .

**15. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక దానికి సమగ్రంగా సమాధానం రాయండి?** **1x6=6**

i. పై పంట నాటికలోని రైతు ఆర్థిక పరిస్థితులను వివరించండి .

ii. కను విప్పు నాటికలోని కొమరయ్య ఆ పాత్ర స్వభావం ఎట్టిది.

**16. క్రింది ప్రశ్నలలో నుంచి ఒక దానికి 20 వాక్యములలో సమాధానం రాయండి.** **1x6=6**

i. శతక లక్షణాలు తెలిపి మీకు తెలిసిన రెండు నీతి శతకాలు గురించి వివరించండి .

ii. పెద్దన కవిత్వ లక్షణాలు తెలపండి .

iii. శ్రీశ్రీ మహా ప్రస్థానం గురించి వివరించండి.

**17. క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసము వ్రాయుము?** **1x8=8**

i. విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞాన    ii. నిరుద్యోగ సమస్య.    iii. నదుల అనుసంధానం.    iv. విద్యార్థులు సంఘసేవ

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE